

జిల్లా న్యాయ ప్రధాన న్యాయాధికారిగా జి.కబర్ది



కర్నూలు(లీగల్), ఆగస్టు 3: కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారిగా జి.కబర్దిని నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఈయన నెల్లూరు జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లా ప్రధాన న్యాయాధికారిగా పని చేసిన ఎస్.శ్రీనివాసరావు గత వారం పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో జి.కబర్దిని నియమిస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.


స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించండి

కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు (కలెక్టరేట్), ఆగస్టు 3: దేశభక్తి భావన ఉట్టిపడేలా స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలను మొక్కుబడిగా కాకుండా దేశ, రాష్ట్ర, జిల్లా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ దేశభక్తి భావన ఉట్టిపడే విధంగా నిర్వహించాలని అన్నారు. ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులను వేడుకలకు ఆహ్వానించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లలు ఎండలో ఇబ్బంది పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆశయాలు జిల్లా ప్రగతి లక్ష్యాలు, పురోగతిపై స్వాతంత్ర దినోత్సవ సందేశాన్ని రూపొందించాలని అన్నారు. పరేడ్ గ్రౌండులో వేదిక, జాతీయ జెండా ఏర్పాట్లు, మార్చ్‌పాస్ట్, శానిటేషన్, తాగునీరు తదితర ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. డ్వామా, హౌసింగ్, వ్యవసాయ, వైద్యఆరోగ్య, విద్య, సర్వశిక్ష అభియాన్, ఇరిగేషన్ అటవిశాఖ, సంక్షేమ శాఖలు ప్రగతి శకటాలను రూపొందించాలని డీఆర్‌డీఏ, ఎస్సీ కార్పొరేషన్, హార్టికల్చర్, ఐసీడీఎస్ తదితర శాకల ఎగ్జిబిషన్ స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్వో మధుసూదన్‌రావు, డీఎస్పీ శ్రీనివాసరావు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శ్రీశైలానికి 4,24,466 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



శ్రీశైలం గేట్ల ద్వారా విడుదల అవుతున్న నీరు



కొనసాగుతున్న వరద ఉధృతి

శ్రీశైలం, ఆగస్టు 3: ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైల జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి వరద ప్రవాహం పెరగడంతో డ్యామ్ క్రస్టు గేట్లను శనివారం 10 క్రస్టు గేట్లను 20 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువ నాగార్జున సాగర్‌కు వదులుతున్నారు. జూరాల నుంచి 2,63,532 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 1,67,556 క్యూసెక్కులు మొత్తం 4,33,088 వరద ప్రవాహం వస్తోంది. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి 4,24,,466 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి చేరింది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 882.50 అడుగులుగా నమోదయింది. జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 202.0439 టీఎంసీలుగా నమోదయింది. అంధ్రప్రదేశ్ జల విద్యుత్ కేంద్రం ద్వారా 24,618 క్యూసెక్కులు, తెలంగాణ జల విద్యుత్ కేంద్రం ద్వారా 38,050 క్యూసెక్కుల, డ్యామ్ క్రస్టు గేట్ల ద్వారా 4,61,560 క్యూసెక్కులు మొత్తం 5,24,228 క్యూసెక్కుల నీటిని దిగువ నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నారు.

ముగిసిన న్యాయాధికారుల వర్క్‌షాపు



ప్రసంగిస్తున్న జి. భూపాల్ రెడ్డి

కర్నూలు(లీగల్), ఆగస్టు 3: జిల్లాలోని న్యాయాధికారులందరికీ స్థానిక జిల్లా కోర్టు హాలులో ఒక రోజు వర్క్‌షాపును శనివారం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయాధికారి జి.భూపాల్ రెడ్డి వర్క్‌షాపును ప్రారంభించారు. ఈ వర్క్‌షాపులో కోర్టులు ఇచ్చిన తీర్పుల అమలు తీరుపై జిల్లా న్యాయాధికారి ఇతర న్యాయాధికారులకు అవగాహన కల్పించారు. ఈ వర్క్‌షాపులో విశ్రాంత న్యాయాధికారి రిసోర్స్ పర్సన్ అయిన జీవీ కృష్ణయ్య, కొట్టు శైలజలు ఈసీల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈసీల విచారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రీసోర్స్‌పర్సన్లు న్యాయాధికారులకు వివరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు పి.వాసు, మురళికృష్ణ, సబ్ జడ్జిలు మల్లీశ్వరి, దివాకర్, జూనియర్ సివిల్ జడ్జిలు పి.జ్యోష్ణదేవి, ఎం.సరోజనమ్మ, జి.వందన, కళ్యాణి పాల్గొన్నారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

డీఈవో శామూయేల్

కర్నూలు(ఎడ్యుకేషన్), ఆగస్టు 3: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి శామూయేల్ తెలిపారు. శనివారం స్థానిక ఎస్ఎస్ఏ సమావేశ మందిరంలో డీఈవో శామ్యూల్ విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు వంద శాతం నమోదు కావాలన్నారు. కొన్ని పాఠశాలల్లో రిపీటెడ్‌గా హాజరు వేయడం లేదని, వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. నాడు-నేడు కింద 90 శాతం పనులు పూర్తయిన వాటిపై దృష్టి పెట్టి మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా తగ్గిందని అన్నారు. అకడమిక్ క్యాలెండర్‌ను తప్పనిసరిగా పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో తేడాలు ఉండరాదన్నారు. అన్ని పాఠశాలలకు బుక్స్ పంపిణీ చేశారని, వాటిని పిల్లలకు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో శామూయేల్

ప్రసన్నకు రూ.10 లక్షలు

- బాలిక నాయనమ్మకు రూ.2 లక్షలు
- చిన్నవంగలి ఘటనపై చలించిపోయిన సీఎం
- ఆర్థిక సాయం ప్రకటించిన చంద్రబాబు నాయుడు

చాగలమర్రి, ఆగస్టు 3: చాగలమర్రి మండలం చిన్నవంగలి ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చలించిపోయారు. బాధిత కుటుంబానికి చెందిన బాలికకు ఆర్థిక సాయం ప్రకటించారు. గురువారం అర్ధరాత్రి మట్టిమిద్దె కూలడంతో చిన్నవంగలి గ్రామానికి చెందిన గురుశేఖర్‌రెడ్డి, దస్తగిరమ్మ దంపతులు, కుమార్తెలు పవిత్ర, గురులక్ష్మిలు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ప్రొద్దుటూరు ఉషోదయ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న రెండో కుమార్తె ప్రసన్న అనాథగా మిగిలింది. ప్రమాద ఘటన సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి ప్రసన్నకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ప్రసన్న నాయనమ్మ నాగమ్మ సంరక్షణలో ఉందని తెలుసుకున్న సీఎం ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేయడంతోపాటు వృద్ధురాలు నాగమ్మకు రూ.2 లక్షలు అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లా అధికారులు విద్యార్థిని ప్రసన్నను కలిసి ధైర్యం చెప్పాలని సూచించారు. చిన్న వయస్సులో తల్లిదండ్రులు కోల్పోయిన ఆ బాలికకు అండగా నిలవాలని చెప్పారు. మరో వైపు పార్టీ పరంగా కూడా ప్రసన్నకు బాసటగా నిలుస్తామని సీఎం ప్రకటించారు. బాలిక సంరక్షణ, విద్య విషయంలో పార్టీ నుంచి కూడా అండగా ఉంటామని పేర్కొన్నారు. అనాథ బాలిక ప్రసన్నకు రూ.10 లక్షలు ప్రకటించిన సీఎంకు రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టర్ల సదస్సుకు రంజిత్ బాషా

కర్నూలు(కలెక్టరేట్), ఆగస్టు 3: విజయవాడలో సోమవారం రాష్ట్ర స్థాయి కలెక్టర్ల సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు కలెక్టర్ రంజిత్ బాషా హాజరు కానున్నారు. మంగళవారం రోజు జరగనున్న ఈ సదస్సుకు ఎస్పీలు కూడా హాజరు కానున్నారు.



నిత్యావసర వస్తువులపై సమగ్ర సర్వే

కర్నూలు(కలెక్టరేట్), ఆగస్టు 3: రేషన్ కార్డుదారులకు అందజేయాల్సిన నిత్యావసర వస్తువులపై సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రేషన్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు, గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు, రైస్ మిల్లర్లతో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్, డీఆర్వో మధుసూదన్‌రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఆర్వో మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం అందజేస్తున్న నిత్యావసర సరుకులైన పంచదార, కందిపప్పు, బియ్యం తదితర వస్తువలను రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు ద్వారా అందజేస్తామన్నారు. సమావేశంలో డీఎస్‌వో కేవీఎస్ఎం ప్రసాద్, రేషన్ డీలర్లు, ఎండీయు ఆపరేటర్లు, గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీలు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

డీఐజీని కలిసిన ఎమ్మెల్యే దస్తగిరి

కర్నూలు(రాజ్‌విహార్ సర్కిల్), ఆగస్టు 3: కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌ను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం డీఐజీని ఆయన కార్యాలయంలో కలిసి శాంతిభద్రతల విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఉన్నారు.

ప్రతి ఇంట్లో ఫ్రైడే.. డ్రైడే తప్పనిసరి

కర్నూలు(హాస్పిటల్), ఆగస్టు 3: వర్షాకాలంలో ప్రతి ఇంట్లో ఫ్రైడే-డ్రైడే తప్పనిసరిగా పాటిస్తే డెంగీ, మలేరియా విష జ్వరాలు దరిచేరవని డీఎంహెచ్‌వో డా.ఎల్. భాస్కర్ అన్నారు. శనివారం ఆయన నగరంలో రోజా-1 అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. సుంకులమ్మ గుడి వీధిలో జరుగుతున్న క్షయ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.



సభ్యులతో కలిసి టీజీవీ కళాక్షేత్రం సావనీర్ ఆవిష్కరిస్తున్న టీజీ వెంకటేశ్

టీజీవీ కళాక్షేత్రం అభివృద్ధికి సహకారం అందిస్తా

కర్నూలు (కల్చరల్), ఆగస్టు 3: టీజీవీ కళాక్షేత్రం అభివృద్ధికి తనవంతు సహ కారం అందిస్తానని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంక టేశ్ అన్నారు. శనివారం రాత్రి నగరంలోని టీజీవీ కళా క్షేత్రంలో కళాక్షేత్రం సభ్యు ల సర్వ సభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ నిత్యం కళాప్రదర్శనలతో టీజీవీ కళాక్షేత్రం కళకళలాడేలా అభివృద్ధి చేశామని తెలిపారు. టీజీవీ కళాక్షేత్రం గౌరవ ఛైర్మన్‌గా టీజీ వెంకటేశ్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కేజీ గంగాధరరెడ్డి, రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

వైద్యులకు బేసిక్ కోర్సు శిక్షణ

కర్నూలు(హాస్పిటల్), ఆగస్టు 3: వైద్య విద్యలో బోధకులుగా ఉన్న వారందరికీ బేసిక్ మెడికల్ ఎడ్యుకేషన్ కోర్సు శిక్షణ ఎంతో అవసరమని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టి నరసమ్మ అన్నారు. శనివారం కాలేజీలోని మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్లలో ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఎంఈయు కోఆర్డినేటర్, డా. సింధియా శుభప్రద ఆధ్వర్యంలో వైద్యుల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ హాజరయ్యారు. శిక్షణలో భాస్కర్ మెడికల్ కాలేజీ అబ్జర్వర్ డా.కవిత, వైస్ ప్రిన్సిపల్ డా. రేణుకాదేవి పాల్గొన్నారు.



















నేడు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల ఎన్నికలు

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 3: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు జిల్లా పరిషత్‌లో ఆదివారం జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలోని తాలూకా యూనిట్ల ఎన్నికలు రెండు నెలల క్రితమే ముగిశాయి. పదేళ్ల తరువాత ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 2014 నుంచి 2021 వరకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ క్రమంలో జిల్లా పరిషత్ యూనిట్ ఎన్నికలు నిర్వహించేందుకు సంఘం నాయకులు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే గత కాలంగా జడ్పీ యూనిట్‌లో రెండు వర్గాలుగా ఉద్యోగులు విడిపోయారు. ప్రస్తుతం ఎన్నికలు దగ్గరకి రావడంతో వేడి మొదలైంది. ఇరువర్గాలు తమ పంతం నెగ్గించుకునేందుకే పావులు కదుపుతున్నారు.

● ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారు ఎన్నికల బరిలో..

జిల్లా పరిషత్ యూనిట్ పరిధిలో ఐదు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు ఎలాగైనా ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ఇక్కడే ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే కొందరు ఉద్యోగులు దీనిని అడ్డుకుంటున్నారు. ఐదు సంవత్సరాలు పూర్తి కాని వారు మాత్రమే పోటీ చేయాలని కొందరు అంటుంటే.. లేదు ఐదు సంవత్సరాలు పూర్తయిన వారు కూడా పోటీ చేయవచ్చని మరో వర్గం భీష్మించుకుని ఉంది. దీంతో రెండు వర్గాల మధ్య వైరం నెలకొంది. జడ్పీ యూనిట్‌లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులు ఎన్నికల్లో గెలిస్తే బదిలీల్లో మినహాయింపు ఉంటుంది.

● మ్యానిఫెస్టో ప్రకటించిన ఓ వర్గం..

రెండు వర్గాలుగా విడిపోయిన ఉద్యోగుల్లో ఒక వర్గం ఓ అడుగు ముందుకేసి ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసింది. యూనిట్ పరిధిలో పని చేస్తే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని...సొసైటీ ఏర్పాటు చేసి ఉద్యోగులకు ప్రభుత్వ ధరకే కొనుగోలు చేసి కాలనీ ఏర్పాటుకు కృషి చేస్తామంటున్నారు. జడ్పీలో లిఫ్ట్ ఏర్పాటుతో పాటు ప్రత్యేకంగా డైనింగ్ హాల్‌ను ఏర్పాటు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు.

ఆపద ప్రబంధన్ పురస్కార్‌కు దరఖాస్తు చేసుకోవాలి

● ఆన్‌లైన్ ద్వారా స్వీకరణ ● కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు(కలెక్టరేట్), ఆగస్టు 3: సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్-2025 అవార్డుకు ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విపత్తు నిర్వహణ రంగంలో వ్యక్తులు, సంస్థలు అందించిన అమూల్యమైన సహకారాన్ని నిస్వార్థ సేవలకు గాను భారత ప్రభుత్వం ఈ అవార్డును ప్రదానం చేయనున్నదని తెలియజేశారు. ప్రతి సంవత్సరం జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి రోజు అవార్డును ప్రకటించనున్నారు. Https://awards.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

వంట ఏజెన్సీపై అదే రగడ



చికిత్స పొందుతున్న లక్ష్మీబాయి



పాఠశాల వద్ద బందోబస్తు కొచ్చిన పోలీసులు

● ఒకే పార్టీ వ్యక్తుల మధ్య ఘర్షణ ● ఇద్దరు ఆసుపత్రిపాలు

ఆదోని (అగ్రికల్చర్), ఆగస్ట్ 2: పొయ్యిలో మంటలు లేవాల్సిన చోట వ్యక్తుల మధ్య మాట మంటలు లేచాయి. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు వంట ఏజెన్సీ నాకు కావాలంటే నాకు కావాలని ఘర్షణకు దిగారు. ఇద్దరు గాయపడి ఆస్పత్రిపాలయ్యారు. రెండు రోజుల క్రితం ఆదోని నియోజకవర్గంలోని గనేకల్ గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ తనకు కావాలంటే తనకు కావాలని గొడవపడి విద్యార్థులకు భోజనం లేకుండా చేసారు. ఇది మరవక ముందే పట్టణంలోని రాజీవ్ గాంధీ నగర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకే పార్టీకి చెందిన వారు ఏజెన్సీ కోసం కొట్టుకున్నారు. ఈ గొడవలో లక్ష్మీబాయి, నాగేష్ గాయాలపాలై ఆసుపత్రిలో చేరారు. ఆర్‌జీ నగర్‌కు చెందని బీజేపీ కార్యకర్త మహేష్ నాయక్ కుటుంబానికి చెందిన అంజలి డ్వాక్రా ఏజెన్సీ లక్ష్మీబాయి మధ్యాహ్న భోజన పథకం వంట చేయాలని త్రీ మెన్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసారు. ఈమేరకు శుక్రవారం వంట చేయడానికి ఆమె వచ్చింది. అయితే గతంలో ఇందిరా గ్రూపులోని పార్వతి అనే మహిళ వంట చేస్తుం డేది. ఆమె భర్త నాగేష్ అప్పట్లో వైసీపీలో ఉండేవాడు. ప్రభుత్వం మారాక ఆయన ఇటీవలే ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నాడు. తమకు వంట ఏజెన్సీ ఇవ్వాలని ఈ దంపతులు ఎమ్మెల్యేను అడిగారు. దీంతో ఎమ్మెల్యే లక్ష్మీబాయితో కలిసి వంట పని చూడమని చెప్పారు. ఈ నేపథ్యంలో లక్ష్మీబాయి, నాగేష్ మధ్య ఘర్షణ జరిగింది. లక్ష్మీబాయి మీద భౌతిక దాడికి పాల్పడ్డారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఈ గొడవను పసిగట్టి ముందురోజే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు వచ్చి ఇరువురిని అదుపు చేశారు. ఎట్టకేలకు పాత ఏజెన్సీ విరమించుకుంటామని ప్రధానోపాధ్యాయుడుకు తెలియజేసారు. గాయపడిన లక్ష్మీబాయి, నాగేష్‌లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ, అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, రమాకాంత్ పరామర్శించారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

కోడుమూరు (రూరల్), ఆగస్టు 3: మండలంలోని అనుగొండలో అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన సుంకన్న (46) అనే రైతు శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సుంకన్నకు 3 ఎకరాల పొలం ఉంది. పత్తి, కూరగాయలు సాగు చేస్తున్నాడు. అయితే పంటల సాగులో కలిసిరాక సుమారు రూ. 9 లక్షల అప్పులపాలయ్యాయి. ఏటేటా నష్టాలు రావడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో వైరుతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో భార్యాపిల్లలు దుఃఖసాగరంలో మునిగిపోయారు. పోలీసులు చేరుకుని మృతదేహాన్ని కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రైతు సుంకన్నకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ బాలనరసింహులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

కోడుమూరు (రూరల్), ఆగస్టు 3: మండలంలోని కొత్తూరు వద్ద శనివారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు కొత్తూరు గ్రామ సమీపంలో ముందు వెళుతున్న బైక్‌ను వెనుక నుంచి మరో బైక్ ఢీకొట్టింది. దీంతో వెనుక బైక్‌పై వెళుతున్న యువతి, యువకుడు కిందపడి తీవ్ర గాయపడ్డారు. ముందు బైక్‌పై వెళుతున్న వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. వారిలో యువతి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే గాయపడిన వారు ఎవరు ? ఎక్కడి నుంచి ఎక్కడికి వెళుతున్నారనే వివరాలు తెలియరాలేదు. ఎస్ఐ బాలనరసింహులు మాట్లాడుతూ ప్రమాద ఘటనపై వివరాలు ఆరా తీస్తున్నామని అన్నారు.

64 మంది సీఐల బదిలీ

కర్నూలు, ఆగస్టు 3: రాయలసీమ రేంజ్ పరిధిలో కర్నూలు, అన్నమయ్య, నంద్యాల, వైఎస్సార్ కడప, అనంతపురం రేంజ్ పరిధిలో 64 మంది సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ శుక్రవారం అర్ధరాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

సీఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
ఎం.చంద్రబాబు నాయుడు	డీటీసీ, నంద్యాల	కర్నూలు రూరల్ సర్కిల్
వి.కిరణ్ కుమార్ రెడ్డి	కర్నూలు రూరల్ సర్కిల్	వీఆర్ ఎస్‌పీ, కర్నూలు
జి.సుబ్బారావు	బనగానపల్లె యుపీఎస్, నంద్యాల	దేవనకొండ యుపీఎస్, కర్నూలు
కుచల శ్రీనివాసులు	దేవనకొండ యుపీఎస్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పీ కర్నూలు
ఎన్.అశోక్ కుమార్	రైల్వేస్ (ఆన్ రిపాట్రిషన్)	కౌతాళం యుపీఎస్, కర్నూలు (న్యూ మంత్రాలయం టూరిస్ట్ ఓపీ పోస్టు)
సి.నల్లప్ప	పాణ్యం సర్కిల్, నంద్యాల	ఆదోని రూరల్ సర్కిల్, కర్నూలు
జి.నిరంజన్ రెడ్డి	ఆదోని రూరల్ సర్కిల్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు
పి.రామలింగయ్య	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు	ఆదోని త్రీటౌన్ యూపీఎస్, కర్నూలు
పి.నరసింహ రాజు	ఆదోని త్రీటౌన్ యూపీఎస్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు
ఎస్‌కే చాంద్‌బాషా	వేంపల్లి యుజీ పీఎస్, వైఎస్సార్ కడప	పత్తికొండ సర్కిల్, కర్నూలు
జి.ఇంతియాజ్ బాషా	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు	డోన్ టౌన్, యూపీఎస్, నంద్యాల
బి.మధుసూదన్‌రావు	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు	వెల్దుర్తి సర్కిల్, కర్నూలు
ఎం.సురేష్ కుమార్ రెడ్డి	వెల్దుర్తి సర్కిల్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పి, కర్నూలు
కె.ప్రవీణ్ కుమార్	డోన్ టౌన్, యూపీఎస్, నంద్యాల	సీసీఎస్, కర్నూలు
ఎ.జయన్న	ఫ్యాక్షన్ జోన్, కర్నూలు	పత్తికొండ అర్బన్ యూపీఎస్, కర్నూలు
కె.మురళీ మోహన్	పత్తికొండ అర్బన్, యూపీఎస్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పీ కర్నూలు
ఎం.యుగంధర్	ప్రొద్దుటూరు ట్రాఫిక్, వైఎస్సార్ కడప	ప్రొద్దుటూరు టూటౌన్ యుపీఎస్, వైఎస్సార్ కడప
జి.అబ్దుల్ కరీమ్	ప్రొద్దుటూరు టూటౌన్ యుపీఎస్, కడప	వీఆర్‌ఎస్‌పీ, కడప
ఎస్.చిరంజీవి	పోరుమామిళ్ల సర్కిల్, నంద్యాల	ఆళ్లగడ్డ టౌన్ యూపీఎస్, నంద్యాల
ఎం.రమేష్‌బాబు	ఆళ్లగడ్డ టౌన్ యుపీఎస్, నంద్యాల	వీఆర్‌ఎస్‌పీ, నంద్యాల
కంబగిరి రాముడు	ఫ్యాక్షన్ జోన్, ప్రొద్దుటూరు, వైఎస్సార్ కడప	ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్, నంద్యాల
పి.హనుమంత నాయక్	ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్, నంద్యాల	వీఆర్‌ఎస్‌పీ, నంద్యాల
బీవీ విక్రమ్ సింహ	బద్వేల్ రూరల్ సర్కిల్, వైఎస్సార్ కడప	ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్, కర్నూలు
కె.మోహన్ రెడ్డి	ఎమ్మిగనూరు రూరల్ సర్కిల్, కర్నూలు	వీఆర్‌ఎస్‌పీ, కర్నూలు
బి.రామకృష్ణ రెడ్డి	కమలాపురం సర్కిల్, వైఎస్సార్ కడప	ప్రొద్దుటూరు వన్‌టౌన్ పీఎస్, వైఎస్సార్ కడప
ఎ.సురేష్ రెడ్డి	పులివెందుల ట్రాఫిక్, వైఎస్సార్ కడప	వేంపల్లి యుపీఎస్, వైఎస్సార్ కడప
పి.మహ్మద్ రఫి	సీసీఎస్, అన్నమయ్య	కొండాపురం సర్కిల్, వైఎస్సార్ కడప
వి.వేణుగోపాల్	కొండాపురం సర్కిల్, వైఎస్సార్ కడప	వీఆర్‌ఎస్‌పీ, కడప
ఎ.మోహన్ కుమార్	వీఆర్‌ఎస్‌పీ, కడప	ఒంటిమిట్ట సర్కిల్, వైఎస్సార్ కడప
ఆర్.పురుషోత్తంరాజు	ఒంటిమిట్ట సర్కిల్, వైఎస్సార్ కడప	వీఆర్‌ఎస్‌పీ, కడప
డి.రామాంజులు	వీఆర్, రేంజ్ కార్యాలయం, కర్నూలు	మన్నూరు యుపీఎస్, అన్నమయ్య
ఎన్.రవీంద్రనాథ్	మన్నూరు యుపీఎస్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ, అన్నమయ్య
ఎం.రాజగోపాల్	పాకల యుపీఎస్, తిరుపతి జిల్లా	బద్వేల్ యుపీఎస్, వైఎస్సార్ కడప
పి.యుగంధర్	బద్వేల్ యుపీఎస్, వైఎస్సార్ కడప	పీలేరు సర్కిల్, అన్నమయ్య
ఎస్.మోహన్ రెడ్డి	పీలేరు సర్కిల్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ, అన్నమయ్య
ఎం.నాగభూషణం	ఆత్మకూరు సర్కిల్, నంద్యాల	బద్వేల్ రూరల్ సర్కిల్, వైఎస్సార్ కడప
జె.ప్రసాద్‌బాబు	రాయదుర్గ్ రూరల్, అనంతపురం	వోయలపాడు సర్కిల్, అన్నమయ్య
పి.పులిశేఖర్	వోయలపాడు సర్కిల్, అన్నమయ్య	మదనపల్లి తాలుకా యుపీఎస్, అన్నమయ్య
ఎస్.శేఖర్	మదనపల్లి తాలుకా యుపీఎస్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ అన్నమయ్య
ఎ.చాంద్‌బాషా	ఎస్సీ, ఎస్టీ సెల్-1 తిరుపతి	మదనపల్లి వన్‌టౌన్ పీఎస్, అన్నమయ్య
యు.వలి బాషా	మదనపల్లి వన్‌టౌన్ పీఎస్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ అన్నమయ్య
కె.రెడ్డి శేఖర్ రెడ్డి	సీసీఎస్ తిరుమల, తిరుపతి	కలికిరి సర్కిల్, అన్నమయ్య
ఆర్.మోహన్	కలికిరి సర్కిల్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పి అన్నమయ్య
ఎస్ గురునాథ్	ఇంటెలిజెన్స్ (ఆన్ రిపాట్రిషన్)	కలకాడ, అన్నమయ్య
డి.శ్రీనివాసులు	కలకాడ, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ అన్నమయ్య
కె. రమేష్	వీఆర్‌ఎస్‌పీ కర్నూలు	మదనపల్లి రూరల్ సర్కిల్, అన్నమయ్య
యు.సద్గురుడు	మదనపల్లి రూరల్ సర్కిల్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ, అన్నమయ్య
కె.హేమసుందర్‌రావు	రైల్వేస్ (ఆన్ రిపాట్రిషన్)	రైల్వేకోడూరు యుపీఎస్, అన్నమయ్య
పి.సురేంద్రనాథ్ రెడ్డి	రైల్వేకోడూరు యుపీఎస్ అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ, అన్నమయ్య
వి. చిన్న పెద్దయ్య	శ్రీసిటి, తిరుపతి	సీసీఎస్, అన్నమయ్య
బి.మల్లికార్జున గుప్త	వీఆర్, అన్నమయ్య	డీసీఆర్‌బీ, అన్నమయ్య
పసుపులేటి రామకృష్ణ	సీసీఎస్-3, తిరుపతి	డీఎస్‌బీ, అన్నమయ్య
జి.సుధాకర్ రెడ్డి	వీఆర్‌ఎస్‌పి, నంద్యాల	నంద్యాల వన్‌టౌన్ పీఎస్, నంద్యాల
బి.మల్లికార్జున గుప్త	వీఆర్, అన్నమయ్య	నంద్యాల ట్రాఫిక్ పీఎస్, నంద్యాల
ఎం.మంజునాథ రెడ్డి	సీసీఎస్, నంద్యాల	బనగానపల్లె రూరల్ సర్కిల్, నంద్యాల
ఎం.రమేష్‌బాబు	వీఆర్‌ఎస్‌పి, నంద్యాల	కొలిమిగుండ్ల యుపీఎస్, నంద్యాల
పి.హనుమంత నాయక్	వీఆర్‌ఎస్‌పీ, నంద్యాల	కోయిలకుంట్ల సర్కిల్, నంద్యాల
వీ.సీతారామిరెడ్డి	ట్రాఫిక్, కడప	రిమ్స్, వైఎస్సార్ కడప
ఏ.గోవిందరెడ్డి	ఆర్‌కే వ్యాలి సర్కిల్	ప్రొద్దుటూరు అర్బన్ (త్రీటౌన్), వైఎస్సార్ కడప
పి.వంశీనాథ్	ఏసీబీ (ఆన్ రిపాట్రిషన్)	దేవనకొండ యుపీఎస్, కర్నూలు
జి.సుబ్బారావు	బనగానపల్లె యుపీఎస్, నంద్యాల	వీఆర్‌ఎస్‌పీ, నంద్యాల
ఎస్‌కే చాంద్‌బాషా	వేంపల్లి యుపీ పీఎస్, కడప	వీఆర్‌ఎస్‌పీ, కడప
పి.పులిశేఖర్	వీఆర్‌ఎస్‌పీ అన్నమయ్య	పత్తికొండ సర్కిల్, కర్నూలు
టి.బాబు	రైల్వే కోడూరు యుపీఎస్, అన్నమయ్య	వీఆర్‌ఎస్‌పీ, అన్నమయ్య

5న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

కర్నూలు(కలెక్టరేట్), ఆగస్టు 3: కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 5వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు.

బీఎస్ఎన్ఎల్ 4జి సిమ్‌కు అప్‌గ్రేడ్ చేసుకోవాలి

కర్నూలు(న్యూసిటీ), ఆగస్టు 3: ఉచితంగా బీఎస్ఎన్ఎల్ 4జీ సిమ్‌కు అప్‌గ్రేడ్ చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా(ఉమ్మడి జిల్లాలు) జనరల్ మేనేజర్ జి .రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 400 సెల్ టవర్ల ద్వారా 4జీ సేవలను దశల వారీగా అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ ఉచిత 4జీ సిమ్‌లు బీఎస్ఎన్ఎల్ కస్టమర్ సర్వీసు సెంటర్లు, ఫ్రాంచేజీలు, రిటైలర్లు, ఏజెంట్ల ద్వారా అందుబాటులో ఉన్నాయన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

శిరివెళ్ల, ఆగస్టు 3 : మండలంలోని గుంప్రమాన్‌దిన్నె మజరా గ్రామమైన రాజనగరానికి చెందిన దాసరి భూమిక(20) అనుమానాస్పదంగా మృతి చెంది న ట్లు ఎస్ఐ సురేష్ శనివారం తెలిపారు. రాజనగరానికి చెందిన చెరుకూరి ఈశ్వర ప్రసాద్, భూమిక దంపతులు ఏలూరు జిల్లా దెందులూరు మండలం కోవలి గ్రామంలో నివసించేవారు. గత నెల 31వ తేదీ అర్ధరాత్రి కోవలిలోని తన స్వగృహంలో భూమిక ఉరేసుకుంది. ఆమె మృతదేహాన్ని స్వగ్రామమైన రాజనగరానికి తీసుకు వచ్చారు. తమ కుమార్తె భూమిక మృతిపై అనుమానాలు ఉన్నాయని తండ్రి దాసరి రామదాసు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.



శివారు ప్రాంతాల అభివృద్ధికి కృషి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత

కల్లూరు, ఆగస్టు 3: కల్లూరు అర్బన్‌లోని శివారు ప్రాంతాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత అన్నారు. శనివారం 21వ వార్డు ఎఫ్‌సీఐకాలనీ-2లో రోడ్డు, డ్రైనేజీ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో కల్లూరు అర్బన్‌లోని అనేక శివారు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. పలు కాలనీల్లో కనీస మౌలిక వసతులు లేవని 16 వార్డుల్లో సమస్యలను గుర్తించి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. నగరపాలక సంస్థ నుంచి నిధులు రాబట్టి అన్ని కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వసతి కల్పిస్తామన్నారు. ఈమేరకు రూ.70 లక్షల నిధులతో రోడ్డు, డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు కే.పార్వతమ్మ, కల్లూరు అర్బన్ 16 వార్డుల అధ్యక్షుడు పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు వేణుగోపాల్, శేషసాయి, కార్పొరేటర్ అరుణ, టీడీపీ, జనసేన, బీజేపి నాయకులు పాల్గొన్నారు.

రేపు అవగాహన సదస్సు

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 3: కర్నూలులోని సమాలోచన (మేధావుల వేదిక) సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు, నగరంలోని వెంకటరమణ కాలనీలోగల వేంకటేశ్వర స్వామి కల్యాణ మండపంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ సంయోజక్ ఎస్‌వీకే మల్లికార్జునరావు తెలిపారు. ఈ సదస్సులో 'మణిపూర్‌లో హింస - వాస్తవ పరిస్థితి', 'హిందువు హింసావాది - ఒక పరిశీలన' అనే అంశాలపై జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి రామ్‌శంకర్ నాయక్, ప్రధాన వక్తగా రాకాలోకం చీఫ్ ఎడిటర్, జాతీయ అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకుడు రాకా సుధాకర్ హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

ఆర్‌యూ అభివృద్ధికి టీజీ సహకారం

కర్నూలు(అర్బన్), ఆగస్టు 3: రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ సహకరిస్తామని చెప్పారని ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్‌టీకే నాయక్ తెలిపారు. శనివారం నగరంలోని మౌర్యాఇన్‌లోని టీజీ వెంకటేష్ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. వర్సిటీకి సంబంధించిన వివిధ విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వర్సిటీ ప్రాంగణంలో ఇండోర్ స్టేడియం మరమ్మత్తులకు సంబందించి తాము ప్రతిపాధించిన రూ.7.50 లక్షల అంచనా వ్యయానికి ఆయన అంగీకారం తెలిపారన్నారు.

'సుప్రీంకోర్టు తీర్పు చారిత్రాత్మకం'

కర్నూలు(కల్చరల్), ఆగస్టు 3: ఎస్సీల వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర అన్నారు. శనివారం కలెక్టరేట్ ఎదుట గల మహాత్ముని విగ్రహం ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



















ఆదోని ● పత్తికొండ ● ఆలూరు ● ఎమ్మిగనూరు ● మంత్రాలయం

శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధికి విరాళం


విరాళం అందజేస్తున్న టీడీపీ ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు

మద్దికెర, ఆగస్టు 3: మండలంలోని ఎం.అగ్రహారం గ్రామ శివారులో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న శ్రీకృష్ణుని రాతి దేవాలయానికి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు విరాళం అందజేశారు. బోయన పోలన్న భార్య బోయన వెంకటలక్ష్మి, కుమారులు బోయన ఎర్రిస్వామి, ఉమాదేవి, శంకర్, చైతన్య ఆలయ నిర్వాహకులు రామాంజనేయులు, శివప్ప, శంకర్‌లకు శనివారం రూ.1,11,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బోయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీశైల దేవస్థానం ట్రస్టు చైర్మన్ పదవి వీరశైవలింగాయత్‌లకే ఇవ్వాలి


సీఎం చంద్రబాబుకు సమస్యలను వివరిస్తున్న కౌశిక్ కుమార్

తుగ్గలి, ఆగస్టు 3: శ్రీశైల దేవస్థానం ట్రస్టు చైర్మన్ పదవి వీరశైవ లింగాయత్‌లకే కేటాయించాలని వీరశైవ లింగాయత్ రాష్ట్ర నాయకులు బాదడ కౌశిక్ కుమార్ కోరారు. శనివారం మంగళగిరిలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ వీరశైవ లింగాయత్‌లు టీడీపీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారని, కర్నూలులో బసవ భవన్‌ను ఏర్పాటు చేయాలని, అలాగే వీరశైవలింగాయత్‌లను ఓబీసీలో చేర్చేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఎంకు విన్నవించామన్నారు. వీరశైవ లింగాయత్‌ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు అందించాలని కోరడం జరిగిందన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని కౌశిక్ కుమార్ తెలిపారు.

అందరికీ న్యాయం చేయాలి

తుగ్గలి, ఆగస్టు 3: వివిధ సమస్యలపై వస్తున్న ప్రజలకు, లబ్ధిదారులకు అందరికీ న్యాయం చేయాలని టీడీపీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తుగ్గలిలో ఇన్‌చార్జి తహసీల్దార్ నాగరాజును పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నల్లగుండ్ల రవి, సోమశేఖర్‌గౌడు, మైరాముడు, ఏకాంత తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా గాదిలింగ



ఆలూరు, ఆగస్టు 3: ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ముత్యాల గాదిలింగను రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ నియమించారు. గాదిలింగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ వర్గానికి మేలు జరుగుతుందన్నారు. మందకృష్ణ, సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వర్గీకరణ జరిగిందన్నా రు.

రేబిస్ మందులను అందుబాటులో ఉంచుతాం

మద్దికెర, ఆగస్టు 3: మండలంలోని బసినేపల్లి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ సెంటర్‌లో కుక్క కాటుకు గురైన బాధితులకు రేబిస్ వ్యాక్సిన్‌ను అందుబాటులో ఉంచుతామని ప్రభుత్వ వైద్యాధికారి రాగిణి తెలిపారు. శనివారం ఆంధ్రజ్యోతిలో పిచ్చికుక్క స్వైర విహారం అనే శీర్షిక ప్రచురితం కావడంతో వైద్యసిబ్బంది స్పందించారు. మదనంతపురం గ్రామంలో కుక్క కాటుకు గురైన వారిని పరామర్శించి వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, వైద్య సిబ్బంది స్వాతి, మాబున్ని ఉన్నారు.

రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ


మొక్కలను పంపిణీ చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసరెడ్డి

దేవనకొండ, ఆగస్టు 3 : కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన 22 మంది రైతులకు పండ్ల మొక్కలను పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు. తానా శ్రీశక్తి భవనంలో సెట్రీస్ ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించారు. రైతులు పండ్ల తోటల సాగుతో ఆర్థికంగా బలోపేతం కావాలని డీఎస్పీ తెలిపారు. మామిడి,చీని, జామ,కొబ్బరి, మహాగని, అంజూక, ఎర్రచందనం తదితర రకాలకు చెందిన 12 వేల మొక్కలను, 22మంది రైతులు దాదాపు 60 ఎకరాలలో సాగు చేయనున్నట్లు సెట్రీస్ ప్రోగ్రాం మేనేజరు నారాయణ తెలిపారు. పండ్ల మొక్కలను సంరక్షించి ఆర్థికంగా ఎదగాలని కప్పట్రాళ్ల దత్తత ఎస్పీ రవికృష్ణ వర్చువల్‌గా గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాసలు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మిగనూరు, ఆగస్టు3: రాష్ట్రంలో విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా నాయకులు సురేంద్ర బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఉపయోగంలేని విద్యావిధానాలను ప్రవేశపెట్టి గందరగోళంలో పాడేశారన్నారు. తక్షణమే ఈ విధానాలను రద్దుచేయలని కోరారు. అలాగే పాఠశాలల విలీనాన్ని రద్దుచేయాలని కోరారు. మూసి వేసిన పాఠశాలలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీటీ శ్రీదేవికి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు వీరప్రతాప్, ఇమ్రాన్, మహ్మద్, పవన్, సలీం పాల్గొన్నారు.

ట్రాక్టర్ల టైర్లు అపహరణ


చోరీకి గురైన ట్రాక్టర్ల టైర్లు

వెల్దుర్తి, ఆగస్టు 3: వెల్దుర్తి పట్టణానికి 2 కి.మీ దూరంలో బ్రహ్మగుండం సమీపాన వైఎస్సార్ సుజల స్రవంతి శుద్ధజల కేంద్రంలో నాలుగు టాక్టర్లకు ఉన్న (ఇంజన్) పెద్దటైర్లు, డిస్కులు, బ్యాటరీ, సెల్ఫ్‌మోటార్లు గుర్తుతెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. సుమారుగా రూ.3లక్షలు ప్రభుత్వానికి నష్టం వాటిల్లింది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య ఫిర్యాదు మేరకు శనివారం పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎమ్మెల్యే


విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, ఆగస్టు 3: విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అధికారులకు సూచించారు. శనివారం పట్టణంలో మైనార్టీ కాలనీలో ఉన్న కస్తుర్బా గాంధీ విద్యాలయాన్ని ఎమ్మెల్యే తనిఖీ చేశారు. విద్యాలయంలో తరగతి గదులను, వంట గదిని పరిశీలించారు. భోజనం, టిఫిన్ ఎలా ఉంది, రుచికరంగా ఉందా, సక్రమంగా వడ్డిస్తున్నారా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వంట మనుషుల్లో సమన్వయం లేకపోవటం వల్ల విద్యార్థినులకు సమయానికి భోజనం అందించలేకపోయారని, ఇక నుంచి ఇలాంటి పునరావృతమైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి, వంట ఏజెన్సీ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట ఎంఈఓ మధుసూదనరాజు, స్థానిక ఎస్‌ఓ కవిత, నాయకులు జయన్న, మాచాని శివ కుమార్, అంజిలు ఉన్నారు.

ఎస్సీ హాస్టళ్లు ఏర్పాటు చేయాలి

పట్టణంలో ఎస్సీ బాలుర, ఎస్సీ బాలికల హాస్టళ్లను ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డిని కోరారు. శనివారం వారు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాజేష్, ఉదయ్, సురేష్, నాగరాజు

సర్వసభ్య సమావేశంలో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం ఏంటి?


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

ఆస్పరి, ఆగస్ట్ 3: సభ్యులు కానీ ప్రైవేటు వ్యక్తులు మండల సర్వసభ్య సమావేశానికి హాజరై పెత్తనం చలాయించడం ఏంటని టీడీపీ సభ్యులు ఆరోపించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుంకర ఉమాదేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి హాజరయ్యారు. వివిధ శాఖ అధికారులు సమావేశంలో తమ శాఖల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ప్రజల సమస్యలపై సభ్యులు కానీ కొందరు వైసీపీ నాయకులు అధికారులను నిలదీయడంపై టీడీపీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దొరబాబు, ఎమ్మార్వో శివశంకర్ నాయక్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, సర్పంచులు లతా శ్రీ, ఆంజనేయ, ఎంపీటీసీలు ప్రభావతమ్మ, రహితుల్లా, మల్లికార్జున్ రెడ్డి, శివకుమార్, హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

రాఘవేంద్ర సర్కిల్ ఆధునికీకరణ



మంత్రాలయం, ఆగస్టు 3: మంత్రాలయం రాఘవేంద్రస్వామి వెలసిన ప్రాంతంలో నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన రాఘవేంద్రసర్కిల్‌ను ఆధునీకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. దాదాపు రూ.10 లక్షల ఖర్చుతో రాఘవేంద్ర సర్కిల్ ఉన్న ప్రాంతాన్ని తొలగించి పక్కనే నిర్మాణం చేపట్టారు. పనులను మఠం ఈఈ సురేష్ కోనాపూర్, ఏఈ బద్రినాథ్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గతంలో కంటే కొంత ఎత్తుగా నిర్మించి అందులో నాలుగు రాఘవేంద్రస్వామి విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. 18న ప్రారంభం కానున్న రాఘవేంద్ర స్వామి ఉత్సవాల నాటికి పనులను పూర్తి చేస్తామని మఠం ఏఏవో మాధవశెట్టి, మఠం మేనేజర్ ఎస్‌కే శ్రీనివాసరావు, వెంకటేశ్ జోషి, తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించాలి

ఆలూరు రూరల్, ఆగస్ట్ 2: ప్రభుత్వ డిగ్రీ, ఐటీఐ కళాశాలలకు నిధులు కేటాయించి భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అన్నారు. శనివారం ఐటీఐ కళాశాల నందు యస్ఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో డిగ్రీ ఐటీఐ కళాశాలలకు సొంత భవనాలు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల భవనాలలో ఐటీఐ, డిగ్రీ కళాశాల కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈప్రాంత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని కృషి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉమేష్, గిరిమూర్తి, ఉపాధ్యాక్షులు మణి, మహేష్, సహాయకార్యదర్శి బసవరాజు, కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు మైన. గోవర్ధన్ పాల్గొన్నారు.

సీఆర్పీలకు డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలి

గోనెగండ్ల, ఆగస్టు 3: సీఆర్పీలకు ప్రస్తుతం జరుగుతున్న డీఎస్సీలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలని జిల్లా సీఆర్పీ సంఘం నాయకుడు పుల్లన్న డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని కస్తూరిబా పాఠశాలలో సమగ్రశిక్షణా జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పెరిగి చార్జిలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. గతంలో పనిచేసిన వారికి సర్వీస్ పాయింట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు స్రవంతి, రమాదేవి, కళ్యాణి, హసీనా, ఉమా, శ్రావణి, శ్రీనివాసులు రవికుమార్ పాల్నొన్నారు.

తప్పుడు రిజిస్ట్రేషన్‌పై చర్యలు తీసుకోవాలి

ముందడుగు వేదిక నాయకుల డిమాండ్


మాట్లాడుతున్న ముందడుగు వేదిక జిల్లా అధ్యక్షుడు చంద్రన్న

ఆదోని టౌన్, ఆగస్టు 3: స్థానిక రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సిబ్బంది డబ్బులకు అమ్ముడుపోయి తప్పుడు రిజిస్ట్రేషన్‌లను చేయకుండా చర్యలు తీసుకోవాలని ముందడుగు వేదిక జిల్లా అధ్యక్షుడు దేశాయి చంద్రన్న కోరారు. శనివారం రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ, పట్టణ పొలిమేరలోని పర్వతాపురం ప్రాంతంలో సర్వేనెంబర్ 134-4, 128-3లోని 1.21 ఎకరాల స్థలం మార్కెట్ వాల్యూ రూ.2,92,82,000 ఉంటే అధికారులు కేవలం రూ.12,10,000కు రిజిస్ట్రేషన్ చేయించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తప్పుడు రిజిస్ట్రేషన్‌కు మూలకారకుడైన సబ్ రిజిస్ట్రార్‌కు కేవలం షోకాజ్ నోటిసు ఇచ్చి సరిపెట్టడం తగదని, ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో వేదిక సభ్యులు వై రామకృష్ణ, క్రిష్టన్న, జిందే సాయికుమార్, కొండప్ప, సందీప్ కుమార్ వి పులికొండ, మదిరే కృష్ణ, పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలి: సీపీఐ



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

ఎమ్మిగనూరు,ఆగస్టు 3: ఎమ్మిగనూరు, మంత్రాలయం నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పట్టణశాఖా కార్యదర్శుల సమావేశాన్ని 13వ వార్డు కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి పూర్తి చేసేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో మహిళా సమాఖ్య కార్యదర్శి ఈరమ్మ, పట్టణ కార్యదర్శి సమీవుల్లా, నాయకులు జబ్బార్, వీరేష్, విజేంద్ర, రాము, సుంకన్న,మల్లికార్జున గౌడ్‌లు పాల్గొన్నారు.

కాంట్రాక్టరుపై చర్యలు తీసుకోవాలి

● కోతకు గురైన రోడ్డును పరిశీలించిన రాఘువేంద్రరెడ్డి
● సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం


ఆర్డీఎస్ ఆనకట్ట సమీపంలో కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న టీడీపీ నాయకుడు రాఘవేంద్రరెడ్డి

కోసిగి, ఆగస్టు 3: ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణ కాంట్రాక్టరు చర్యలు తీసుకోవాలని మంత్రాలయం టీడీపీ నాయకుడు ఎన్.రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం కోతకు గురైన ఆర్డీఎస్ ఆనకట్ట దగ్గర ఉన్న తాత్కాలిక రోడ్డును పరిశీలించారు. రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అగసనూరు సమీపంలో ఆర్డీఎస్ ఆనకట్ట దగ్గర గత వైసీపీ ప్రభుత్వ హయంలో తాత్కాలిక రోడ్డును నాసిరకంగా ఏర్పాటు చేయడంతో వరదనీటికి ఆ రోడ్డు కోతకు గురైందన్నారు. గ్రామ ప్రజలు, టీడీపీ నాయకుల నుంచి విషయం తెలుసుకుని వెంటనే కోతకు గురైన రోడ్డుకు జేసీబీ ట్రాక్టర్లతో మరమ్మతుల పనులు యుద్ధప్రాతిపదికన చేయించామని, ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సాతనూరు, అగసనూరు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టరుపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ఎన్.రామకృష్ణారెడ్డి, ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, అయ్యన్న, జ్ఞానేష్, తోవి రామకృష్ణ, ఈరయ్య, రామాంజనేయులు, నాగేంద్ర, రాముడు, గుండేష్, తదితరులు ఉన్నారు.

నిబంధనలకు వ్యతిరేకంగా చికిత్స చేస్తే కఠిన చర్యలు తప్పవు


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వోలు

గోనెగండ్ల, ఆగస్టు 3: ఆర్ఎంపీ వైద్యులు కేవలం మాత్రలు, సిరప్‌లు మాత్రమే ఇవ్వాలని, అలా కాకుండా నిబంధనలకు వ్యతిరేకంగా రోగులకు చికిత్స చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఎంహెచ్‌వోలు సత్యవతి, మురళి, సీఐ రామకృష్ణయ్య ఆర్ఎంపీలను హెచ్చరించారు. శనివారం గోనెగండ్లలోని ఎంపీడీవో సమావేశ భవనంలో మండల ఆర్ఎంపీల తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గత నెలలో గంజహళ్లి గ్రామంలో ఒక ఆర్ఎంపీ చేసిన ఇన్‌జెక్షన్ కారణంగా ఒక బాలుడు మృతి చెందాడని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్ఎంపీలు ఇన్‌జెక్షన్, యాంటిబయాటిక్ మందులను, ఫ్లూయిడ్స్‌లను వాడరాదని వారు హెచ్చరించారు. అలాగే గర్భిణులకు వైద్యం, కాన్పులు, గర్భస్రావం చేయరాదని సూచించారు. ఆర్ఎంపీలు తమ క్లినిక్‌కు ప్రథమచికిత్స కేంద్రం అని పేరుపెట్టుకోవాలని ఎవరికి ఇన్‌పెషెంట్‌గా చికిత్సలు చేయరాదని రోగికి మరణం సంభవిస్తే 302 కేసు నమోదు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవళి, మెడికల్ ఆఫీసర్ కార్తీక్, డాక్టర్ బాలమురళికృష్ణ, ఆర్ఎంపీ సంఘం నాయకులు ఉస్మాన్, నాగేశ్వరరెడ్డి, హనీఫ్ ఆర్ఎంపీలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

ఆలూరు, ఆగస్టు 3: ఎస్సీల మధ్య వర్గీకరణ పేరుతో బీజేపీ చిచ్చు పెట్టిందని వర్గీకరణ రాజ్యాంగ విరద్ధమని అన్నారు. శనివారం స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆయన మాట్లాడుతూ ఆర్టికల్ 341 సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తమ అగ్రవర్ణాల రాజకీయ లబ్ధికోసం పైశాచిక ఆనందం పొందుతున్న బీజేపీ ప్రభుత్వం దళితులను అణగదొక్కాలని చూస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రాల్లో అన్నదమ్ములుగా ఉన్న దళితల మధ్య చిచ్చు పెట్టారన్నారు. ఎస్సీలను విభజించడాన్ని మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో మాల మహానడు సీనియర్ నాయకులు వన్నూరు గోపాల్, నాగరాజు, బోజ్జప్ప, నగరూరు చంద్ర, చాగి లింగప్ప, వెంకట్ రాముడు, నాగరాజు భరత్, గిరి మల్లప్ప, రాము, మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఎస్సీలకు కేటాయించాలి

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



ఇళ్ల స్థలాల్లో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

మద్దికెర, ఆగస్టు 3: మద్దికెర గ్రామంలోని 444/2 సర్వే నెంబరులో ఉన్న నాలుగెకరాల స్థలాన్ని పూర్తి స్థాయిలో ఎస్సీలకే కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం విక్టర్ ప్రసాద్ అన్నారు. శనివారం పేదలకు పంపిణీ చేయడానికి కేటాయించిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ప్రభుత్వ స్థలం కొనుగోలు చేసిందని, ఆ స్థలంలో 54 మందికి మాత్రమే ఇంటి స్థలాలు కేటాయించిందని, మిగతవారికి ఇవ్వలేదని అన్నారు. దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, లేకపోతే చర్యలు తప్పవన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు పారా రాఘవేంద్ర, సర్పంచ్ బండారు సుహాసిని, వీఆర్వో రంగస్వామి, ఎస్ఐ రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

6న ఎస్సీ కమిషన్ ఆఫీసుకు రావాలని ఆదేశాలు: తాను మద్దికెర వస్తున్నప్పటికీ సోషల్ వెల్ఫేర్ డీడీ, ఆర్డీవో, మద్దికెర తహసీల్దార్, డీఎస్పీ, సీఐలు రాకపోవడంతో ఆగ్రహించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ ఈ నెల 6వ తేదీన విజయవాడలోని ఎస్సీ కమిషన్ ఆఫీసుకు రావాలని వారిని ఆదేశించారు.

పోలీసుల గుప్పిట్లో బిలేకల్

● ఇరు వర్గాలకు చెందిన 67 మందిపై కేసు నమోదు


బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

ఆస్పరి, ఆగస్టు 2: మండలంలోని బిలేకల్ గ్రామంలో కూరగాయల వేలంపాట సందర్భంగా టీడీపీ, వైసీపీ నాయకుల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఇందులో పోలీసులు, టీడీపీ, వైసీపీ నాయకులు గాయపడ్డారు. అవాంఛనీయ సంఘటలు చెలరేగకుండా శనివారం గ్రామంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్ఐలు, ఒక్క స్పెషల్ టీం పోలీసు సిబ్బందితో కలిపి 22 మంది పోలీసుల పహారాలో బిలేకల్ గ్రామం ఉంది. శుక్రవారం జరిగిన అల్లరిలో పాల్గొన్న వారు కానీ, ఇతరులు కానీ అల్లర్లకు పాల్పడకుండా పటిష్ట చర్యల్లో భాగంగా పోలీసు బందోబస్తు నిర్వహించారు. గ్రామంలో ఇరువర్గాలకు చెందిన 67 మందిపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఉపాధ్యాయుల వివాదంపై డిప్యూటీ ఈవో విచారణ


ఉపాధ్యాయులను విచారిస్తున్న డిప్యూటీ ఈవో వెంకటరమణారెడ్డి

ఆదోని (అగ్రికల్చర్), ఆగస్ట్ 3: పట్టణంలోని ఓ ప్రధాన పురపాలక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మధ్య ఘర్షణపై శనివారం డిప్యూటీ ఈవో వెంకటరమణారెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. శనివారం ఆంధ్రజ్యోతిలో ఉపాధ్యాయుల మధ్య ఘర్షణ అనే కథనంతో జిల్లా డీఈవో స్పందించారు. డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డిని, ఎంఈవో శ్రీనివాసులను పాఠశాలకు ఉదయమే విచారణకు పంపారు. వారు ప్రధానోపాధ్యాయుడితోపాటు పక్క పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడిని పిలిపించి ఘర్షణకు గల కారణాలను విచారించారు. సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన గురువులే ఇలా పాఠశాల కార్యాలయంలో దాడి చేసుకోవడం సిగ్గుచేటని మందలించారు. ఇరువురుతో జరిగిన ఘటనపై రాతపూర్వకంగా రాయించుకున్నారు. ఈ నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్‌కు అందిస్తామని డిప్యూటీ డీఈవో తెలిపారు.

ఆలూరు అభివృద్ధికి కృషి చేస్తా

● పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజినేయులు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు

ఆలూరు, ఆగస్టు 3: వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని గుంటూరు జిల్లా పత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజినేయులు అన్నారు. శనివారం రాత్రి స్వగ్రామమైన ఆలూరు పట్టణానికి మొదటి సారిగా రావడంతో ఆలూరు టీడీపీ సీనియర్ నేత వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికి గజ మాలతో సన్మానించారు. అంబేడ్కర్, మహర్షి వాల్మీకి విగ్రహాలకు పూలమాల వేశారు ఆయన మాట్లాడుతూ తాగు నీటి సమస్య పరిష్కారానికి, కృషి చేస్తానన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నేత వీరభద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రామాంజినేయులు సహకరించాలన్నారు.. కార్యక్రమం బీజేపీ ఇన్‌చార్జీ వెంకటరాముడు, వీరశేఖర్, మోహన్ రాజ్, నరసప్ప, సురేంద్ర, కుమ్మ రామంజినేయులు, ప్రహ్లాద రెడ్డి, సాలీ సాహెబ్, నీలకంఠ, నెట్టప్ప, అద్దాం, పత్రాళ్ళ మల్లికార్జున, రాము, హరి రెడ్డి, దేవేంద్ర, మసాలా జగన్, రాజశేఖర్, హనుమప్పా, ఎమ్మార్పీఎస్ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, కత్తి రామాంజినేయులు పాల్గొన్నారు.

● ఆలూరు సాయిబాబా ఆలయంలో గుంటూరు జిల్లా పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజినేయులు, టీడీపీ సీనియర్ నేత వీరభద్ర గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక నిధులు కేటాయించాలి


మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ఆదోని (అగ్రికల్చర్), ఆగస్ట్ 3: కార్మికులకే కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు అన్నారు. శనివారం రెండో రోజు జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చేసిందని ఆరోపించారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రమాద బీమా అమలు చేసి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, బీఎస్ గోపాల్, ఈరన్న, మహానంద రెడ్డి, తిప్పన్నా, వీరారెడ్డి, రామాంజనేయులు, వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

పొలాలకు సాగు నీరందించాలి: టీడీపీ


ఎల్లెల్సీ డీఈకి వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

నందవరం, ఆగస్టు 3: పంట పొలాలకు సాగునీరు అందించాలని అందించాలని టీడీపీ నాయకులు బార్గవ్ యాదవ్, మాజీ ఎల్లెల్సీ డైరెక్టర్ కోండయ్య, దమ్మిడి సోమేష్ ఎల్లెల్సీ డీఈ లక్ష్మణ్ కుమార్‌ను కోరారు. శనివారం ముగతి గ్రామానికి చెందిన రైతులు డీఈకు వినతిపత్రం ఇచ్చారు. ఆయాకట్టు కింద రైతులు వందల ఎకరాల్లో పంటలు సాగు చేశారని, ప్రస్తుతం వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే ఎల్లెల్సీ ద్వారా ఆయకట్టులకు సాగునీరు అందించాలన్నారు.

విద్యార్థి బస్సును నడపాలి

నందవరం, ఆగస్టు 3: మండలంలోని పూలచింత, నందవరానికి ప్రత్యేకంగా విద్యార్థి బస్సు నడపాలని పీఎస్‌యూ జిల్లా కార్యదర్శి సురేష్ కోరారు. శనివారం డిపో మేనేజర్ అమరనాథ్‌కు ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. గత ఏడాదిగా బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దాదాపు 80 మంది విద్యార్థులు ఆయా గ్రామాల నుంచి ఎమ్మిగనూరు వెళ్లన్నారన్నారు. విద్యార్థినులు బస్సు సౌకర్యం లేనందుకు బడి మానేస్తున్నారన్నారు. కార్యక్రమంలో విష్ణు, భూపాల్ అంజి, రవి, కార్తీక్, నవీన్, తరుణ్ పాల్గొన్నారు.

ఫిల్టర్‌బెడ్‌కు మరమ్మతులు

పత్తికొండ, ఆగస్టు 3: పత్తికొండ పట్టణానికి తాగునీటిని సరఫరాచేసే పందికోన రిజర్వాయర్ మంచినీటి పథకం ఫిల్టర్‌బెడ్‌లకు మరమ్మతులు చేపడుతున్నట్లు మైనర్ ఇరిగేషన్ డీఈ మహబూబ్‌ఖాన్ శనివారం తెలిపారు. ఫిల్టర్‌బెడ్ మరమ్మతులకు వారంరోజులు సమయం పడుతుందని, అప్పటివరకు ప్రత్యామ్నాయమార్గం ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అయితే ప్రత్యామ్నాయం ద్వారా అందించే నీరు ఫిల్టర్‌కాకుండా వస్తుందని, అందువల్ల ప్రజలు ఆ నీటిని తాగునీటి అవసరాలకు వాడుకోరాదని సూచించారు. సాధారణ అవసరాలకు మాత్రమే నీటిని వినియోగించుకోవాలని కోరారు. ఫిల్టర్‌బెడ్‌ల మరమ్మతుల అనంతరం తిరిగి స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తామని, ప్రజలు గమనించి నీటిని వాడుకోవాలని కోరారు.

2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలి


మాట్లాడుతున్న గోట్ల చంద్రశేఖర్, రామన్న

మంత్రాలయం, ఆగస్టు 3: 2003 డీఎస్సీ అభ్యర్థులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు గోట్ల చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి రామన్నలు డిమాండ్ చేశారు. శనివారం మంత్రాలయం మండలంలోని సూగూరు, చిలకలడోన, కల్లుదేవకుంట, చెట్నహళ్లి పాఠశాలల్లో డీటీఎఫ్ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం అమలు చేసి ఉపాధ్యాయులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.గత ఐదేళ్లలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారనీ, వెంటనే పీఆర్సీ ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలన్నారు. నాడు-నేడు అసంపూర్తిగా మిగిలిపోయిన పాఠశాలల భవనాలను వేగంగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా నాయకులు ఈశ్వర్ రెడ్డి, జగదీష్, లచ్చప్ప, రవికుమార్ పాల్గొన్నారు.